హైదరాబాద్ వార్త

సమస్యల వలయంలో శ్మశాన వాటిక

నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు
అధికారులు పట్టించుకోవడం లేదు : కార్పొరేటర్

నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు

నార్సింగి, డిసెంబర్ 28 ప్రభాతవార్త : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడన్న చందంగా తయారైంది బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో వార్డులోని స్మశాన వాటిక పరిస్థితి. స్వయంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్మశాన వాటికల నిర్మాణానికి, ఆధునీకరణకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాలని ఆదేశించినా ఈ స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిసునతన్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల తరబడి ఉన్న ఈ స్మశాన వాటిక సమస్యల వలయంగా మారింది. నీటి వసతి లేక మరుగుదొడ్లు, స్నానాల గదులు నిరుపయోగంగా మారాయి. తాగుబోతులు, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిపోయింది. స్మశాన వాటికకు చెందిన భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నా కాపాడాల్సిన అధికారులు కళ్లు మూసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రహారీగోడ, గేటు లేక, సెక్యూరిటీ లేక చుట్టు పక్కల వారంతా వచ్చి ఇక్కడే చెత్తను వేస్తున్నారు. దీంతో ఈ స్మశాన వాటిక కాస్త డంపింగ్ యార్డులా మారిపోయింది. దుర్వాసన వెదజల్లుతూ అంత్యక్రియలకు ఇక్కడికి వచ్చే వారికి ప్రత్యక్ష నరకంను చూపిస్తుంది. చెత్తను ఆటోల్లోనే వేయాలని, రోడ్లపై వేస్తే కఠిన శిక్షలు వేస్తామని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పదే పదే చెబుతున్న ప్రకటనలు పత్రికలకే పరిమితం అయ్యాయి. అంత్యక్రియలకు వచ్చిన ప్రజలంతా ఇక్కడి సమస్యలు చూసి పాలకులు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల సమయంలో అవి చేస్తాం, ఇవి చేస్తామని ఓట్లను దండుకునే నాయకులు స్మశాన వాటికలోని సమస్యలు పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లు, రోడ్లు, కరెంటు, గ్రంథాలయం, నీటి బిల్లులు ముక్కు పిండి వసూలు చేస్తున్న కార్పోరేషన్ అధికారులు అదే స్థాయిలో మా సమస్యలు పరిష్కరించడంలో దృష్టి సారించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులైనా, ప్రజా ప్రతినిధులైనా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం దారుణం అని వయోజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ గంధంగూడలోని స్మశాన వాటికలో చెత్తను వేసిన దృశ్యం

అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు : కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ లోని ఒకటో వార్డులో ఉన్న స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలని స్వయంగా నేనే అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని స్థానిక కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానికులు చనిపోయిన ప్రతీసారి స్మశాన వాటికకు వెళితే ప్రజలు సౌకర్యాలు ఎప్పుడు కల్పిస్తారని నిలదీస్తున్నారని తెలిపారు. ప్రజలతో పాటు స్వయంగా కార్పోరేటర్నైనా నేను కూడా అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. త్వరలోనే ఈ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టకపోతే స్థానికులందరితో కలిసి కార్పోరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ హెచ్చరించారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తీవ్రంగా గాయపడిన ఇద్దరు కార్మికులు

నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డు వద్ద పేలిన డిటోనేటర్ ■ 20 ఫీట్ల మేర ఎగిసిపడ్డ బండరాళ్లు

నార్సింగిలో డిటోనేటర్ పేలి, ఇద్దరు కార్మికులు గాయపడ్డది ఇక్కడే (ఇన్‌సెట్‌లో) పేలుడులో గాయపడ్డ కార్మికుడు

నార్సింగి, డిసెంబర్ 28 ప్రభాతవార్త : కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన హైదరాబాద్ నగర శివారుల్లోని నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగిలోని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇక్కడ అడ్డుగా వచ్చిన ఓ బండరాయిని పగులగొట్టేందుకు కాంట్రాక్టర్ మూడు రోజుల ముందే డిటోనేటర్లను అమర్చాడు. మట్టిలో అవి కానరాకపోవడంతో అలాగే వదిలేశాడు. బుధవారం ఉదయం తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో ఇదే బండరాళ్లను పగులగొట్టేందుకు రాము, గౌతమ్‌లు వచ్చారు. అక్కడ రాము డిల్లర్ మిషన్‌తో బండరాయిని పగులగొడ్తుంటే ఒక్కసారిగా పెద్ద శబ్దంతో డిటోనేటర్ పేలిపోయింది. ఈ సంఘటనలో రాము తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా, గౌతమ్‌కు కూడా బలమైన గాయాలే అయ్యాయి. ఇద్దరికి చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రి లో చికిత్స అందిస్తున్నారు. ఈ పేలుడులో 20.ఫీట్ల మేర బండరాయి ఎగిరి పడిందని స్థానికులు పేర్కొన్నా రు. ఇక్కడ డిటోనేటర్ మూడు రోజుల క్రితం పెట్టి మరిచారా? లేక ఇతర ప్రాంతాల నుంచి తీసువచ్చి వేసిన బండరాళ్లు కావడంతో పాత డిటోనేటరా? అన్నది విచారణలో వెలుగు చూస్తుంది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ఈ విషయంపై స్పందిస్తూ బుధవారం ఉదయం 9.45.గంటల ప్రాంతంలో నార్సింగిలో పేలుడు సంభవించిందని స్థానికులు 100.కు ఫోన్ చేసి సమాచారం అందిం చారని, 100 నుంచి మాకు సమాచారం అందగానే మేము సంఘటనా స్థలానికి వెళ్లామని తెలిపారు. గతంలో పెద్ద పెద్ద బండరాళ్లను ఇక్కడ తీసుకువచ్చి పడేసి నట్లు ఆనవాళ్లు ఉన్నాయని, ఇక్కడ పేలిన డిటోనేటర్ పాతదే అయి ఉంటుందని అభిప్రాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరు కార్మికుల్లో ఒకరి పరిస్థితి విషమంగానే ఉందని, మరొకరు కోలుకుంటున్నారని తెలిపారు. ఈ మేరకు సదరు కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శివకుమార్ వివరించారు.

బాలిక అదృశ్యం కేసును ఒక్కరోజులోనే ట్రేస్ చేసిన పోలీసులు

అదృశ్యం అయిన తేజస్వి

ధర్నాచౌక్, డిసెంబర్ 28, ప్రభాతవార్త: మతిస్థిమితం సరిగాలేని ఒక బాలిక ఇంటి నుండి అదృశ్యం అయిన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కవాడిగూడకు చెందిన నానాజీ, అక్షిత లకు తేజస్వి (13) అనే కుమార్తె ఉంది. తేజస్వి మానసిక పరిస్థితి సరిగా లేకపోవటంతో ఆమెను ఇంట్లోనే ఉంచి, తల్లి తండ్రులు పనికి వెళ్లేవారు. మంగళవారం తేజస్విని ఇంట్లో వదిలి నానాజీ, అక్షిత పనికివెళ్లారు. మధ్యాహ్నం నానాజీ ఇంటికి వచ్చే సమయానికి తేజస్వి ఇంట్లో కనిపించకపోవటంతో పరిసర ప్రాంతాలలో వెతికారు. తేజస్వి దగ్గర ఉండే ఫోన్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావటం, తేజస్వి ఆచూకీ తెలియకపోవటంతో కంగారుపడిన కుటుంబసభ్యులు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించగా బాలిక ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు. ఆటో నెంబర్ ఆధారంగా డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా బాలిక ఎల్బీనగర్ కామినేని హాస్పటల్ వద్ద దిగినట్లు తెలిపాడు. కామినేని పరిసర ప్రాంతాలలో విచారించగా బాలిక చాలా సేపు అక్కడ కూర్చుని, తరువాత నడుచుకుంటూ వెళ్లినట్లు తెలిసింది, ఆ ప్రాంతంలో సీసీ ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బుధవారం సాయంత్రం పాప ఆచూకీ తెలుసుకోగలిగారు. ఉస్మానియా యూనివర్సిటీ వద్ద ఉన్న పాపను గాంధీనగర్ పోలీసులు గుర్తించి, పాపను తల్లి తండ్రులకు అప్పగించటంతో అందరూ ఆనందించారు. ఒక్కరోజులోనే తమ పాప ఆచూకీ కనుగొని తమకు అప్పగించిన గాంధీనగర్ పోలీసులకు పాప తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు.

మంత్రి సబితా సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మహిళా

మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు

సరూర్‌నగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని జల్‌పల్లి చెందిన సీనియర్ మాజీ సర్పంచ్, బిజెపి నాయకురాలు సల్ల భద్రమ్మ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. బుధవారం ఆమె జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ వార్డు సభ్యులు కరుణమ్మ, బావమ్మలతో పాటు జి.లక్ష్మి, రేణుక తదితరుల మహిళలతో కలిసి గులాబి గూటికి చేరారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారికి గులాబి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భద్రమ్మ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి పని తీరును చూసి బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, జల్‌పల్లి మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి యాంజాల జనార్ధన్, కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

మలక్‌పేట, డిసెంబరు 28 ప్రభాతవార్త: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కరెంట్ తీగపై పడిని టిపర్ట్‌ను తీయడానికి ప్రయత్నించిన ఓ యువకుడికి విద్యుత్ షాక్ తగిలి మరణించిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ కథనం ప్రకారం.. మూసారాంబాగ్‌లో నివసిస్తున్న విద్యార్థి రవితేజ (19) తన ఇంటి సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కరెంట్ తీగపై పడిని టి.పర్ట్‌ను తీయడానికి ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. దీంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందాడు. అదే సమయంలో సమీపంలో ఉన్న సుష్మ, ఆమె కుమారుడికి కూడా విద్యుత్ షాక్ తగిలి మోచేతికి గాయాలయ్యాయి. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తక ప్రాధాన్యతపై అవగాహన

హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో పుస్తక నడక ● ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

ధర్నాచౌక్, డిసెంబర్ 28, ప్రభాతవార్త: హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనలో భాగంగా బుధవారం పుస్తక ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ పుస్తక నడక కార్యక్రమం చేపట్టారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కట్టమైసమ్మ దేవాలయం నుండి ఎన్టీఆర్‌స్టేడియంలోని బుక్ ఫెయిర్ వరకు ఈ నడక కొనసాగింది. పలు పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పుస్తకం వర్ధిల్లాలి, పుస్తకమే ప్రపంచం, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని ర్యాలీగా నడుచారు. పోలీస్ హౌసింగ్‌బోర్డు కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా ఈ కార్యక్రమంను ఉద్దేసించి మాట్లాడుతూ తెలంగాణలో పోలీసులకు లాఠీతో పని తగ్గిపోయింది కానీ పుస్తకాలకు మాత్రం డిమాండ్ పెరిగిందని అన్నారు. ఇంటర్‌నెట్ వచ్చిన తరువాత పుస్తకం కనుమరుగయ్యింది అని అపోహ పడేవారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనకు వస్తున్న ఆదరణ చూస్తుంటే పుస్తకాలకు నానాటికీ ఎంత డిమాండ్ పెరుగుతోందో అర్థమవుతోందని అన్నారు. తెలంగాణలో కవులకు కరువు లేదని, బుక్‌ఫెయిర్ అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ మాట్లాడుతూ పుస్తకాలు చదవండి, మొక్కలు నాటండి అని పిలుపునిచ్చారు.



పుస్తక నడక కార్యక్రమంలో పాల్గొన్న గౌరీశంకర్ తదితరులు

అవంతి కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లు పక్కకు పెట్టి పుస్తకాలు చదవాలని పిలుపునిచ్చారు. మంచి పుస్తకాలు చదవటం ద్వారానే మంచి పౌరులుగా తయారవుతారని అన్నారు. ఈ పుస్తక నడక కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్, కార్యదర్శి స్రుతికాంత్ భారతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్ వాసు పాల్గొన్నారు.

దేశంలో ఫాసిజం ప్రమాదకరంగా మారింది: ప్రొఫెసర్ హరగోపాల్

ధర్నాచౌక్, డిసెంబర్ 28, ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్టేడిఇయంలో కొనసాగుతున్న 35వ హైదరాబాద్ నేషనల్ బుక్‌ఫెయిర్ నందు బుధవారం పలు పుస్తకాలు ఆవిష్కరించారు. అలిశెట్టి ప్రభాకర్ వేదికపై కవి ఇక్బాల్ రచించిన కళ చెదరని స్వప్నం పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కే.శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాన్ని గట్టిగా పట్టుకోవాలని, అంతే కాక నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరించాలని అన్నారు. ఇక్బాల్ రచించిన చెరరని స్వప్నం కవిత్వం సమాజాన్ని ప్రభావితం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో ఫాసిజం ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కవిత్వం ప్రజలలో చైతన్యం తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక సభ్యులు వనమాలి, రచయిత స్కైలాబ్ పాల్గొన్నారు.

అరుణతార అరిబండి, అఖిల భారత కిసాన్ సభ సంక్షిప్త చరిత్ర పుస్తకాలు ఆవిష్కరణ: అరిబండి ప్రసాద్ రచించిన అరుణతార, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అరిబండి లక్ష్మీనారాయణ ప్రమేయం, ప్రయాణం పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దోపిడి ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని అన్నారు. కమ్యూనిజం అజరామరణం అన్నారు. అఖిల భారత రైతు సంఘం నేత సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ చరిత్ర రాయటం అంత తేలిక కాదన్నారు. చరిత్రకు ఒక కోణం ఉంటుందని, చరిత్ర రాసే వారు సమగ్రంగా ఉండాలని, జరుగుతున్న చరిత్రలో ప్రతి ఒక్కరి భాస్వామ్యాన్ని పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ భాస్కర్, రైతు సంఘం నేతలు జంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి అరిబండి లక్ష్మీనారాయణ, మనోహర్ అలిబండి, అనిల్ అరిబండి పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ సభలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

పేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు

అప్జల్‌గంజ్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: ఉస్మానియా ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన అత్యాధునిక రోగ నిర్ధారణ యంత్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలంగాణ వైద్య సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సీబులిటి కిందర పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వారు తొలి విడతగా మంజూరు చేసిన నిధులతో ఉస్మానియా ఆసుపత్రి డెర్మాటాలజీ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యా ధునిక టిజర్స్ మిషన్, గ్యాస్ట్రా ఎంట్రాలజీ విభాగంలో మ్యానోమెట్రి మిషన్ యంత్రాల ను ఆయన ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, అదనపు సూపరిండెంటెంట్ డాక్టర్ బి.త్రివేణి, డెర్మాటాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటకృష్ణ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డాక్టర్ బి. రమేష్‌కుమార్, వివిధ విభాగాల వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో అందు బాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్యపరికరాల మ్యానోమెట్రి, లేజర్ మిషన్, పువ్వా, థెరఫీమిషనులు వైద్య, విద్యార్థులు తమ నైపుణ్యతను పెంపొందిం చుకోవాలన్నారు. అందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. 3కోట్ల 90లక్షల నిధులను ప్రతిపాధించగా, 35లక్షల వ్యయంతో డెర్మాటాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాలలో వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి టి.హరీష్‌రావుకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు పాండునాయక్, నాగప్రసాద్, శ్రీరంగలక్ష్మి, రాజీవ్‌సింగ్, విడిఎస్ ప్రసాద్, ఆర్ఎంఓలు బి.శేషాద్రి, బంగారిశ్రీనివాసులు, రఫీ, సిద్దిఖీ, సాయిశోభ, తదితరులు పాల్గొన్నారు.

లేజర్‌పువ్వా థెరిఫీ యంత్రాన్ని ప్రారంభిస్తున్న డిఎంఇ డాక్టర్ రమేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్‌లు

పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్ పి విజయారెడ్డి

ఖైరతాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: నిరుపేద బడుగు, బలహీన వర్గాల వారందరికి ఆశాజ్యోతిగా నిలిచిన పబ్బతిరెడ్డి జనార్ధన్ రెడ్డి పిజె ఆర్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖైరతాబాద్ లోని పిజెఆర్ విగ్రహానికి విజ యారెడ్డి కార్యకర్తలు, అభిమాన నాయకులు, అనుచరులతో కలిసి దివంగత నేత పి.జనార్ధన్‌రెడ్డి భారీ విగ్రహానికి పూల మాల పుష్ప గుచ్చాలతో ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్ర మాలైన వైద్య శిబిరం, పిజెఆర్ క్రికెట్ టోర్నమెంట్, అన్నదానం తదితర వంటి కార్యక్రమంలో విజయారెడ్డి పాల్గొన్నారు. మరోవైపు పిజె ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంఎల్ఎ పి.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత పిజెఆర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆయన కుటుంబ సమేతంగా జనార్ధన్ రెడ్డి విగ్రహానికి పూల మాల, పుష్ప గుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలు రోహిన్ రెడ్డి, యం.అనిల్ కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఎస్.కె.షరీఫ్, తదితర నాయకులు, అభిమానులు పాల్గొని పిజెఆర్ అమర్ హై అంటూ పుష్పగుచ్చాలతో ఖైరతాబాద్ వాడ వాడల్లో ఆయన విగ్రహాలకు అంజలి ఘటించారు.

పాతబస్తీలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావం

కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ తదితరులు

చార్మినార్, డిసెంబరు 28 ప్రభాతవార్త : పాతబస్తీ లాల్ దర్వాజ చౌరస్తా వద్ద బుధవారం చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 138వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరిగింది. చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగురు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.సురేష్ బాబు, జి.శ్రీనివాస్, బి.మధు, మోహన్, బోయ నరేష్, ఎం.శ్రీనివాస్, కృష్ణయాదవ్, రాజు మహేందర్, కృష్ణ, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

నగ్నసత్యాలకు ప్రతిరూపం 'తూరుపువాడ' దీర్ఘగేయ కవిత్వం

తూరుపువాడ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గద్దర్, విమలక్క, రాపోలురాములు, ముత్తయ్య, మాష్టార్జీ, పి.రవీందర్, రచయిత చిలుక భాస్కర్ తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 28 ప్రభాతవార్త : వృత్తిరీత్యా ప్రభుత్వోపాధ్యాయుడు, ప్రవృత్తిరీత్యా రచయిత, నటుడు, గాయకుడైన డా. చిలుక భాస్కర్ తన కలం నుండి ఎన్నో నగ్నసత్యాలకు ప్రతిరూపంగా తూరుపువాడ దీర్ఘగేయ కవిత్వం అందించారని రాపోలు సందీప్ ఛారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖల సౌజన్యంతో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన డా. చిలువ భాస్కర్ రచించిన 'తూరుపువాడ' పుస్తకావిష్కరణ సభకు విచ్చేసిన వక్తలు అన్నారు. అంబేద్కర్ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు రాపోలు రాములు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజాయుద్ధనౌక గద్దర్, గౌరవ అతిథులు ప్రొఫెసర్ పి.ముత్తయ్య, మాష్టార్జీ, ప్రజావాగ్గేయురాలు, అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారస్వీకర్త పసునూరి రవీందర్, చిలుక మల్లేష్, బి.సోమయ్య, జి.రవికుమార్, నల్ల రాధాకృష్ణ, చీమ శ్రీనివాస్, పుస్తక రచయిత డా. చిలుక భాస్కర్‌లతో కలిసి తూరుపువాడ దీర్ఘ గేయకవిత్వం పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

మున్నూరుకాపు కుటుంబాల బహిష్కరణపై ఖండన

నిరసనలో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఆర్వీమహేందర్ తదితరులు

బేగంబజార్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: నంది పేట మండలం పరిధి లోని షాపూర్ గ్రామంలో సుమారు 80 మంది మున్నూరు కాపు కుటుంబాల ను సాంఘీక బహిష్కరణ చేయడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆర్వీ మహేందర్‌కుమార్ పటేల్ తీవ్రంగా ఖండించారు. గ్రామ బహిష్కరణ చేసిన వారిపై పోలీసు కేసులు పెట్టి కఠినగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆర్వీమహేందర్‌కు మార్ పటేల్ నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌తోపాటు ఎసిపి, ఆర్‌డిఓల దృష్టికి గ్రామ బహిష్కరణ విషయాన్ని తీసుకువెళ్లారు. అందుకు వీలైనంత తొంద రంగా నిజ, నిజాలు తెలుసుకుని రిపోర్ట్‌ను జిల్లాకలెక్టర్‌కు అందచేస్తామని ఆర్‌డిఓ హామి ఇచ్చినట్లు తెలిపారు. మున్నూరు కాపు కులస్థులను గ్రామ బహిష్కరణ చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గ్రామ బహిష్కరణ చేసిన ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తేలేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్నూర్ కాపు ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

వినతి పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 28 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. బుధవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని సన్‌రైజ్ ఎన్‌క్లేవ్‌లో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. రోడ్లు డ్రైనేజీ మంచినీరు వీధి దీపాలు పార్కు అభివృద్ధి తదితర సమస్యలను కాలనీ వాసులు మైనంపల్లి దృష్టికి తెచ్చారు. సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్ రఘునాథ్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ప్రభుత్వ ఆసుపత్రి వసతులను పరిశీలించిన కార్పొరేటర్

అల్వాల్, డిసెంబరు 28 ప్రభాతవార్త: ఓల్డ్‌అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి తాత్కాలిక భవనంలోకి మారిన నేపథ్యంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి పరిస్థితులు వసతులను బుధవారం పరిశీలించడం జరిగింది. నూతన భవన నిర్మాణం నేపథ్యంలో ఆసుపత్రిని కొత్తబస్తీ చౌరస్తా వద్ద గల ప్రభుత్వ సామాజిక భవనంలోకి మార్చారు. కోవిడ్ కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలను ఆదేశించింది. ఈ నేపథ్యంలలో రోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ప్రధాన వైద్యురాలు లక్ష్మీ ప్రసన్నను కోరారు. జిహెచ్ఎంసి పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్ కవిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భగవంతున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : జక్కుల మహేశ్వర్ రెడ్డి

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 28 ప్రభాతవార్త: భగవంతున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లిలోని దేవీ భద్రకాలి మాత ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ, అయ్యప్ప స్వామి రథం ఊరేగింపులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాధస్వరం, కవాడి, భజన, వాయిద్యం వంటి కార్యక్రమాలు పలువురిని అలరించారు.

దేశంలోని ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ : జి నిరంజన్

కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్యక్షులు జి.నిరంజన్,కాంగ్రెస్ నాయకులు కన్నయ్యలాల్,రాహుల్

చార్మినార్, డిసెంబరు 28 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో బుధవారం చార్మినార్ వద్ద కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జి.నిరంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలోని ప్రజల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చార్మినార్ వద్ద పార్టీ పతాకాన్ని ఎగురు వేశారు. మాజీ సిఎల్‌పి. నాయకులు పి.జనార్దన్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,ఓంప్రకాష్ శర్మ,పి.రాహుల్, మూసా,దినేష్,ముజాహిద్ హుస్సేన్, రాజేష్, వాల్మీకి,వినయ్ కుమార్,జె.నరేష్, ముసీబుల్లా షరీఫ్,యూసుఫ్ దానిష్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాహుల్ భారత్ జోడోయాత్రతో బిజెపి గుండెల్లో రైల్లు పరుగెడ్తున్నాయి

యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్

కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త: రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్‌జోడో యాత్రలో కేంద్రంతో ఢిల్లీలో అధికారంలో ఉన్న బిజెపి గుండెల్లో రైల్లు పరుగెడ్తున్నాయని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ అన్నారు. 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామ్‌నగర్‌లోని రిసాలలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోహెర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనీల్‌కుమార్‌యాదవ్‌మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మార్పును ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, కల్పనాయాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు వీడి,కృష్ణ, రుషికేష్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, రజనీకాంత్, రమేశ్‌గౌడ్, మేడి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసి ముదిరాజ్ సంఘం సభ్యులు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

దుండిగల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు బుధవారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ముదిరాజ్‌లు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా కృషి చేస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహ్మద్ రఫీ, జీడిమెట్ల ఫిషర్‌మెన్ కో-ఆపరేటీవ్ సోసేటీ సభ్యులు యాదగిరి, కృష్ణ, యాదమ్మ, లక్ష్మీ, శంకర్, సత్యవతి, సత్యమ్మ, పోచమ్మ, నీలవల్లి, వెంకటేశ్, రాములు, నర్సింహా, పోచయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమంలో మొదటిస్థానం తెలంగాణ

రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డా. కె.వాసుదేవరెడ్డి

పురస్కారగ్రహీతలైన దివ్యాంగులతో వాసుదేవరెడ్డి, దైవజ్ఞ శర్మ, యాదగిరి తదితరులు

రవీంద్రభారతి, డిసెంబరు 28 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి అనేక సహాయ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.3016 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 5,51,000మందికి సంవత్సరానికి 2000 కోట్లు ఖర్చుచేస్తూ పెన్షన్ అందిస్తూ ఆసరాగా నిలబడమే కాకుండా వికలాంగుల సహకార సంస్థ ద్వారా నూరుశాతం సబ్సిడీతో సహాయ ఉపకరణాలు, సబ్సిడీలోన్లు అందిస్తూ దివ్యాంగుల సంక్షేమంలో దేశంలో తెలంగాణ మొదటిస్థానంలో ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డా. కె.వాసుదేవరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో బాలుమూరి సుమన్‌రావు చారిటబుల్ ట్రస్ట్, దివ్యాంగుల సేవాసంఘం సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్షుడు గౌని యాదగిరి నిర్వహణలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ మానోత్సవ వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాసుదేవరెడ్డి దివ్యాంగుల అభ్యర్థన మేరకు స్త్రీ శిశుసంక్షేమశాఖ నుండి వికలాంగుల సంక్షేమశాఖను డీమెర్జ్ చేసి వికలాంగులకు ప్రత్యేకంగా శాఖను ఏర్పాటు చేసిందన్నారు.

ప్రతి విధ్యార్థికి ట్రాఫిక్ నియమాలపై అవగాహణ అవసరం

టీటీఐ ట్రాఫిక్ ఎసిపి శంకర్‌రాజు

విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపి శంకర్‌రాజు,ప్రిన్సిపల్ లక్ష్మిప్రసన్న

తార్నాక, డిసెంబర్ 28 ప్రభాతవార్త: ప్రతి విధ్యార్థికి ట్రాఫిక్ నియమాలపై అవగాహణ ఉండాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేయినింగ్ (టిటిఐ) ఏసీపీ జి. శంకర్ రాజు పేర్కొన్నారు. బుధవారం బేగంపేట్ టిటిఐ ఆద్వర్యంలో సారథి స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధుగా పాల్గొన్న ఏసీపీ శంకర్‌రాజు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాణ కల్పించడంతో పాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ట్రాఫిక్ రూల్స్‌పై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడతూ మైనర్లు వాహనాన్ని నడుపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతానియమాలు పాటించి జాగ్రత్తగా వాహనాలను నడుపాలని సూచించారు. అతిక్రమించి వాహనాలు పడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. రాంగ్‌రూట్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవంటి రూల్స్‌కు విరుద్ధమైనవి చేస్తే చట్టరిత్యా నేరం అన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడుపవద్దని, హెల్మట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఎంతో మంది వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి విలువైన ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నగర కమీషనర్, ట్రాఫిక్ అదనపు కమీషనర్ ఆదేశాల మేరకు గత ఆరునెలలుగా వివిద స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్.లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు ఎంతో అవసరం అన్నారు. మోటార్ వాహన చట్టం గురించి, ట్రాఫిక్ రూల్స్ అందరికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అబ్దుల్ మజీద్ ఖాన్, కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సార్ కిరాయిలు కట్టుకోలేక పోతున్నాం..

మాకు ఇళ్లు కేటాయించేలా చూడండి అంటూ మర్రికి మహిళల మొర

బేగంపేట డిసెంబరు 28,ప్రభాతవార్త : సార్ మమ్మల్ని ఇళ్లు ఖాళీ చేయించి ఆరేళ్లు అవుతుంది. అద్దె ఇళ్ల కిరాయిలు కట్టుకోలేక పోతున్నాం. మాకు ఇళ్లు కేటాయించేలా అధికారులతో మాట్లాడి మాకు సహాయం చేయండి అంటూ రాంగోపాల్‌పేట డివిజన్ అంబేద్కర్ నగర్‌కు చెందిన పలువురు మహిళలు భాజపా నాయకులు మర్రి శశిధరరెడ్డిని కలిసి మొర పెట్టుకున్నారు. బుధవారం బేగంపేట లోని మర్రిశశిధరరెడ్డి కార్యాలయానికి వచ్చిన మహిళలు తమ సమస్యను వివరించారు. తాము రాంగోపాల్‌పేట డివిజన్ అంబేద్కర్ బస్తీలో నివసించే వారమని, ఆరేళ్ల క్రితం తామంతా బస్తీ ఖాళీ చేసి కిరాయి ఇళ్లలో ఉంటున్నామని, బస్తీలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అలాట్ మెంట్ జరిగి ఏడాది అవుతున్నా తమ(లబ్దిదారులు)కు ఇండ్లు ఇవ్వలేదని వారు మర్రికి వివరించారు. ఈ విషయాన్ని తాను హైదరాబాద్ కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తీసికు వెళతానని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. మర్రిని కలిసిన వారిలో శ్రావణ్‌కుమార్, మహేష్, కృష్ణ, అజీజ్, ముస్తాఫా, సదానంద, జావిద్, గంగూభాయ్, రుక్మిణి, మంజుల, కళావతి, యాదమ్మ, షహీద్ బేగం తదితరులు ఉన్నారు.

దేశ ప్రజల హృదయాల్లో కాంగ్రెస్ పార్టీకి సుస్థిర స్థానం : టీపీసీసీ కార్యదర్శి శీలం

మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించిన టీపీసీసీ కార్యదర్శి శీలం

బేగంపేట డిసెంబరు 28,ప్రభాతవార్త : భారతదేశ ప్రజల హృదయాలలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో సుస్థిర స్థానం ఉందని, ఎన్నో త్యాగాలు కాంగ్రెస్ పార్టీ చేసిందని టీపీసీసీ కార్యదర్శి శీలం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ మహాత్మాగాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కల్సి శీలం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ విట్టల్,డా.శివకుమార్ లాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్‌కుమార్ యాదవ్,సర్వేశ్ యాదవ్, లక్ష్మణ్,నందికంటి రవి,అశోక్ చారి,వేద ప్రకాష్, రమేష్, చిరంజీవి, మహేష్, మనీషా, శంకర్, జగదీష్, శివకుమార్, నరేష్,శ్రీనివాస్,శ్రీను పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు నేరేడ్‌మెట్ పిఎస్‌కు రాష్ట్రంలో 9వ స్థానం

నేరెడ్‌మెట్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: అవుట్ స్టాండింగ్ సేవలకు గుర్తింపుగా నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రంలో 9వ స్థానాన్ని దక్కించుకుంది. నేరాల అదుపునకు తీసుకున్న జాగ్రత్తలతో పాటు కేసుల పరిష్కారంలో అత్యంత ప్రతిభకనబర్చినందుకు నేరేడ్‌మెట్ పిఎస్‌కు 9వ స్థానం లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 19 పోలీస్‌స్టేషన్లను బెస్ట్ పోలీస్ స్టేషన్లుగా ఎంపిక చేయగా అందులో నేరేడ్‌మెట్ పిఎస్‌కు 9వ స్థానం దక్కింది. ఈ మేరకు రాచకొండ కమీషనర్ మహేష్ భగవత్ చేతుల మీదుగా నేరేడ్‌మెట్ ఇన్స్‌పెక్టర్ ఎ.నర్సింహ్మా స్వామి ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు. నెల వారి క్రైం రివ్యూ మీటింగులు, కేసుల ప్రెవెన్షన్, డిటెన్షన్, కేసుల దర్యాప్తుకు అత్యధికంగా కేసుల పరిష్కారం నేరస్తుల కన్విక్షన్, డయల్ 100 రెస్పాన్స్, స్టేషన్ హైజ్ మేనేజ్‌మెంట్ వర్క్ మేనేజ్‌మెంట్, స్టేషన్ డిజిటలైజేషన్ సేవలు తధితల అంశాలల్లో ప్రతిభ ఆధారంగా ఈ అవార్డులను ఎంపిక చేశారు. రాష్ట్రంలో 19 పిఎస్‌లు ఎంపిక కాగా అందులో రాచకొండ కమీషనరేట్ పరిధిలో 9 వ స్థానాన్ని నేరేడ్‌మెట్ పిఎస్ అవార్డును దక్కించుకుంది..

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొనాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

చార్మినార్, డిసెంబరు 28 ప్రభాతవార్త : చార్మినార్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జనవరి నెల రెండవ తేదీ నుంచి జరగనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి మందిరం పూజారి శృంగారం ఆత్రేయచార్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. పలువురు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారి శృంగారం ఆత్రేయ చార్యులు మాట్లాడుతూ జనవరి రెండు నుంచి 16వ తేదీ వరకు వైభవంగా వైకుంఠ ఏకాధశి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.

పాటిగడ్డలో 6 కోట్లతో ఆసుపత్రి నిర్మాణానికి ఏర్పాట్లు : మంత్రి తలసాని

పాటిగడ్డలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి తలసాని తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: గర్భిణీ మహిళలు ప్రసవాల కోసం రోగులకు పాటిగడ్డలో 20 బెడ్‌లను ఆసుపత్రిని నిర్మిస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పాటిగడ్డలో 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆసుపత్రి భవన మ్యాప్‌ను బుధవారం మంత్రి తలసాని నివాసంలో అధికారులతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకట్, మెడికల్ విభాగం ఎస్ఈ సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఆలయంలో మొక్కలు నాటిన కౌన్సిలర్

అయ్యప్ప ఆలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని శ్రీశ్రీశ్రీఆశితవత్సల అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో బుధవారం కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆలయానికి మరింత శోభను తీసుకురావడంలో భాగంగా దేవతా వృక్షాలైన మారేడు, మహాబిల్వం, ఏకబిల్వం, ఉసిరి, జమ్మి, తులసి, బ్రహ్మకమలం, తెల్లజిల్లేడు తదితర 50 రకాల మొక్కలను ఆలయ ఆవరణలో నాటడం జరిగిందన్నారు. అదే విధంగా ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

మేడ్చెల్ కలెక్టర్ కార్యాలయానికి సిటీ బస్సులు నడపాలి

కంటోన్మెంట్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి సిటీ బస్సులను నడపాలని తెలంగాణ పేద ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అర్ల సత్తిరెడ్డి బుధవారం ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ మేడ్చెల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు సిటీ బస్సులు లేక పోవడంతో ప్రజలు, రెవెన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని మేడ్చెల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సిటీ బస్సులు నడుపాలని విజ్ఞప్తి చేశారు.

పేదల పెన్నిధి పిజేఆర్

దివంగత మాజీ ఎమ్మెల్యే పీజేఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త : పేదల పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీ.జనార్ధన్‌రెడ్డి అనీ వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బిట్ల అన్నారు. బుధవారం దివంగత మాజీ ఎమ్మెల్యే పి.జనార్ధన్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు పీవీఆర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లతో పాటు నగర నలుమూలల నుంచి పెద్దఎత్తున పీజేఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు పీ.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ముద్దుబిడ్డ, పేదల ఆశాజ్యోతి, అసెంబ్లీ టైగర్ అహర్నిశలు పేదల సమస్యల కోసం పోరాడేవారని ఆయన సేవలను ప్రజలు ఎన్నటి మరువరని పేర్కొన్నారు. ఎర్ర కృష్ణ, అర్జున్, రవి పాల్గొన్నారు.

'డ్రైవర్‌బాబు డాక్టరయ్యాడు' కథాసంపుటి గ్రంథావిష్కరణ

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త: జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో పొత్తూరి జయలక్ష్మి రచించిన 'డ్రైవర్‌బాబు డాక్టరయ్యాడు' కథాసంపుటి ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి వి.వి. రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచా చారి హాజరై ఈ గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగించారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి : మంత్రి తలసాని

కాచిబౌలీలో నాలాను పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట డిసెంబరు 28,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం రాంగోపాల్ పేట డివిజన్ పరిధిలోని కాచిబౌలి నాలాలో పూడిక తొలగింపు,అభివృద్ధి పనులను ఆయన అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ నాలా పరిసర ప్రాంత ప్రజలు చెత్త,ఇతర వ్యర్థాలను నాలాలో వేయడం వల్ల నీరు సక్రమంగా వెళ్లదని, దీంతో నీరు నిల్చి దుర్వాసన వస్తుందని, దోమలు పెరిగి రోగాల బారిన పడటం జరుగుతుందని వివరించారు. నాలాల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాచిబౌలిలో నాలా వెంట ఉన్న గోడ శిధిలావస్థకు చేరి కూలడానికి సిద్దంగా ఉందని, స్థానిక మహిళలు మంత్రి దృష్టికి వచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి ఆ ప్రాంతాన్ని పరిశీలించి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా తమ కాలనీలో వాటర్ సీవరేజ్ సమస్య పరిష్కరించాలని కోరగా వెంటనే ప్రతి పాదనలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిటీ హాల్ నిర్మాణానికి కూడా వారం రోజులలో ప్రతి పాదనలు అందజేయా లని ఆదేశించారు. అదే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెత్త తరలించే వాహనం సక్రమంగా రావడం లేదంటూ కొందరు మంత్రి దృష్టికి తీసుకు రాగా ప్రతి రోజు చెత్త వాహనం వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, జోనల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జీఎం రమణారెడ్డి, బస్తీ వాసులు నర్సింగ్‌రావు, భగత్‌సింగ్, ప్రశాంత్, వినోద్, జగ్గూ, కిషోర్, సత్యనారాయణ, రాజేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీజేఆర్‌కు నివాళి

ఎస్పీఆర్ హిల్స్ చౌరస్తాలో దివంగత మాజీ ఎమ్మెల్యే పీజేఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జేపీ జ్ఞానేశ్వర్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త : అన్నా అంటే నేనున్నా అంటూ సమస్యలలో ఉన్న పేదలకు అన్ని వేళల అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు దివంగత మాజీ సీఎల్పీ పీ.జనార్ధన్‌రెడ్డి ఎస్పీఆర్ హిల్స్ మహాత్మానగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు జేపీ జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం రహమత్‌నగర్, ఎస్పీఆర్‌హిల్స్ చౌరస్తాలో సీనియర్ నాయులు జేపీ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పీజేఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భవాని శంకర్, లియాకత్ ఆలీ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

టిటిడిలో 14 వరకు తిరుప్పవై ప్రవచనాలు

సైఫాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో ధనుర్మాసంను పురస్కరించుకుని లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి రోజు సాయంత్రం తిరుప్పవై ప్రవచనాలు కోనసాగుతున్నాయని టిటిడి ఎఇఒ జగన్‌మోహనాచారి తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ తిరుప్పవై ప్రవచనాలు జనవరి 14వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు డా.ఎం.లక్ష్మణాచార్యులచే కోనసాగుతాయన్నారు. భక్తులు ఈ

మిమిక్రి కళకు ఆధ్యుడు వేణుమాధవ్

హనుమంతరావు కోలాను సత్కరిస్తున్న మధుసూదనాచారి

సైఫాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: మిమిక్రి కళారూపాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన గొప్ప కళాకారుడు నేరళ్ళ వేణుమాధవ్ అని ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి సిరికోండ మధుసూదనాచారి కొనియాడారు. బుధవారం కుందన్‌బాగ్‌లోని ప్రముఖ అకృతి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేణుమాధవ్ 90వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేణుమాధవ్ లాంటి అరుదైన కళాకారుడు తెలుగువారు కావడం మన అందరి అదృష్టమన్నారు. ఏలాగైన ఒక్కసారి ఇతరుల స్వరాన్ని వింటే తిరిగి చెప్పగలిగే ప్రతిభ ఆయన సొంతమన్నారు. ఎంతో మంది రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు స్వరాన్ని అనుకరించమని అడిగేవారన్నారుఈ సందర్భంగా సినీయర్ మిమిక్రి కళాకారుడు హనుమంతరావు కోలాను మధుసూదనాచారి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఫిక్కి సిఎండి అచ్యుత జగదీష్‌చంద్ర, జనార్ధన్, ఇమిటేషన్‌రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మిమిక్రితో అలరించారు.

రాష్ట్రం ఏర్పడిన తరువాత ఘనంగా అన్ని పండుగలకు ప్రాధాన్యత

టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి

మోతె శోభన్ రెడ్డిని సన్మానిస్తున్న చర్చ్‌పాస్టర్

తార్నాక, డిసెంబర్ 28 ప్రభాతవార్త: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లాలాగూడ ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో క్రిస్మస్ ఫిస్ట్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శోభన్‌రెడ్డి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ గిఫ్టులను ప్రభుత్వం అందజేసిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి ఎలా అందుతున్నాయో యావత్ భారతదేశంలోఅందరికి ఫలాలు అందేవిదంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌ను పెట్టారని పార్టీకి ఏసు ప్రభు దీవెనలు ఉండాలని వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 29న నారాయణ్ సేవా కేంద్రం ప్రారంభం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

సైఫాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వికలాంగులు, పేదల పునరావాసం కోసం పనిచేస్తున్న ప్రముఖ సేవా సంస్థ నారాయణ్ సేవా సంస్థాన్ ఆధునాతన వసతుల తో పునర్ నిర్మించిన భవనం ప్రారంభోత్సవం జనవరి 29వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆ సంస్థ ప్రతినిధులు అల్కా చౌదరి, మణిందర్‌సింగ్, రిథిష్‌జాగీదార్, రోహిత్‌తివారి, మహేంద ర్‌సింగ్, రాజత్‌గౌర్, అభయ్‌చౌదరి తదితరులు ఇందుకు సంబంధించిన నారాయణ సేవా కేంద్ర ప్రారం భోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కోఠిలోని ఇసామియాబజార్‌లోని ఈ కేంద్రం లో ఫిజియోథెరపి సెంటర్, ఆర్టిఫిషియల్ లింబ్ వర్క్‌షాప్, మొబైల్ రిపెరింగ్ ట్రైనింగ్ సెంటర్, కంప్యూటర్ ట్రైనింగ్, కుట్టు శిక్షణ ఇవ్వబడతాయని తెలిపారు. వికలాంగ రోగులకు ఉచిత రోగనిర్ధారణ, తద్వారా ఉదయ్‌పూర్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు, కృతిమ అవయువాల పంపిణి కోనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా అబిడ్స్‌లోని తాజ్‌మహాల్ హోట ల్‌లో నారాయణ్ సేవా కేంద్రంలో విశేష సేవలు అందించిన ప్రముఖులను ఘనంగా సత్కరిస్తున్నామన్నారు.

31న హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో రంగస్థల అంశాలపై సదస్సు

నాంపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త : జనపథం థియేటర్ రిపర్టరీ ఆధ్వర్యంలో ఈ నెల 31 శనివారం రాత్రి 7గంటలకు ఇందిరా పార్కు వద్దనున్న ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో రంగస్థలానికి సంబంధించిన వివిధ అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు జనపథం థియేటర్స్ తెలిపారు. ప్రముఖ కవి, కథారచయిత, దర్శకుడు దెంచాల శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, వక్తలు డిఎస్ఎన్.మూర్తి తెలుగు నాటకరంగంలో ప్రయోగాలు అనే అంశంపై; జె.విజయకుమార్‌జీ తెలంగాణలో విస్తృత నాటకరంగం; రామ్‌మోహన్ హోలగుండి ప్రపంచ నాటకరం గం-పరిశీలన; ఎన్.సుబ్బరాజు వర్తమాన పద్యనాటక రంగం; శ్రీనివాస్ దెంచాల భారతీయ ఆధునిక నాటక రంగం-జనపదం సంచార నాటక రిపర్టరి 38 సంవత్సరాల ప్రయాణం అనే అంశాలపై ప్రసంగి స్తారని, రంగస్థల నటుడు శ్రీధర్ బీచరాజు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో రంగస్థలప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి సదస్సును జయప్రదం చేయాలన్నారు.

ఆత్మస్థయిర్యమే దివ్యాంగుల అభ్యున్నతికి సోపానం : మంత్రి కొప్పుల ఈశ్వర్

రవీంద్రభారతి, డిసెంబరు 28 ప్రభాతవార్త : దివ్యాంగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో వారి సంక్షేమానికి ఇతోధికంగా కృషిచేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు, ప్రతీనెలా 3,016 రూపాయల పెన్షన్, చట్టరీత్య రిజర్వేషన్ల అమలు, సబ్సిడీలు, సబ్సిడీ ఋణసౌకర్యం తదితర ఎన్నో కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరుపుతోందని, అయితే దివ్యాంగులు ఎట్టి పరిస్థితుల్లో ఆత్మన్యూనతకు లోనుకావద్దని, సకలాంగులతో ఏవిషయంలోనూ తీసిపోరని, ఆత్మస్థయిర్యమే ఆయుధంగా ముందుకుపోతే విజయం, అన్నిరంగాల్లో అభ్యున్నతికి తిరుగే ఉండదని, ప్రతీరంగంలోనూ గొప్పగా రాణిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద డిజేబుల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, 3 జాతీయ అవార్డుల గ్రహీత, ప్రముఖ నాట్యకారిణి డా. పి.పద్మావతి నిర్వహణలో వైభవోపేతంగా జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, కొత్త శ్రీనివాస్, కొత్త కృష్ణవేణి, జె.ఎల్.శ్రీనివాస్, విజయభాస్కర్, బాబామిరియలతో కలిసి ముందుగా ప్రతిభావంతులైన దివ్యాంగులను ఘనంగా సత్కరించారు.,

రూ. 4 లక్షల హాష్ ఆయిల్ స్వాధీనం

మలక్‌పేట, డిసెంబరు 28 ప్రభాతవార్త: హాష్ ఆయిల్ విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్దనుండి సుమారు రూ. 4లక్షల విలువ చేసే ఒక కిలో హాష్ ఆయిల్, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి వెంకటరమణ వివరాలకు తెలియజేశారు. విలాసాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించడానికి జగద్గిరిగుట్ట కు చెందిన సందీప్‌గౌడ్ (25), వినయ్‌కుమార్‌రెడ్డిలు గంజాయి హాష్ ఆయిల్ విక్రయాలు చేపట్టారు. మల్కాజ్‌గిరికి చెందిన పాత నేరస్థుడు పృథ్వీరాజ్‌ను సంప్రదించారు. దీంతో అరకు కు చెందిన కృష్ణకు రూ. 70వేల నగదును ఇచ్చి పృథ్వీరాజ్ ఒక కిలో హాష్ ఆయిల్‌ను నగరానికి తీసుకువచ్చి మలక్‌పేట నల్గొండ చౌరస్తావద్ద సందీప్‌గౌడ్, వినయ్‌కుమార్‌రెడ్డిల కు అందజేశాడు. చాదర్‌ఘాట్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్ట ర్ ప్రకాష్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోషకుమార్‌లు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్దనుండి రూ. 4 లక్షల విలువగల ఒక కిలో హాష్ ఆయిల్, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు చాదర్‌ఘాట్ పోలీసలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీని దొడ్డిదారిన ప్రైవేటు పరం చేసే కుట్రను ఆపాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు రవాణా సంస్థలో సొంత బస్సులు ఖరీదు చేయకుండా ప్రైవేటు బస్సులకు ప్రాధాన్యత ఇవ్వడం ఆర్టీసీని దొడ్డిదారిన ప్రైవేటు పరం చేయడానికి జరుగుతున్న కుట్రని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఆర్టీసీలో ఆదాయం పెరిగిందని అధికారులు చెప్పడం ప్రజను మోసం చేయడంలో ఒక భాగమేనని ఆర్టీసీని ప్రైవేటువారికి అప్పజేప్పి చోద్యం చూడటానికి అంతమంది అధికార యంత్రాంగం అవసరమా ? అని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు చెల్లించకుండా, పిఆర్సీలు అమలు చేయకుండా ఆర్టీసీకి అదాయం పెరిగిందని చెప్పడం పెద్ద మోసమన్నారు. ఆర్టీసీ అదాయానికి అక్రమ రవాణాను అపకుండా ఉద్యోగుల కడుపు కొట్టి ఆర్టీసీని నడపడంలో ఔచిత్యం ఎంతో ప్రభుత్వం ఆలోచించాలని, అక్రమ రవాణాను అరికడతారని పోలీస్ అధికారిని నియమిస్తే ఆ పనిచేయకుండా ప్రైవేటు బస్సులు పంచడానికి చర్యలు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎలక్ట్రిసిటి బస్సులపై వస్తున్న సబ్సిడీని పొందకుండా ప్రైవేటు బస్సుల వారు పొందే విధంగా చేయడానికి ఆర్టీసీ మెధావులు అవసరమా? ప్రశ్నించారు. ఆర్టీసీ ప్రైవేటు పరం చేయనని సిఎం కెసిఆర్ బహిరంగంగా ప్రకటించారని, ప్రస్తుతం జరుగుతున్న తంతుపై ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. కేవలం బస్ భవన్ మాత్ర మే రాష్ట్ర ప్రభుత్వం అదీనంలో ఉంచుకుని బస్సులను ప్రైవేటువారికి అప్పజెప్పితే అది ప్రభుత్వ రంగ సంస్థ ఏలావుతుందన్నారు.

ఫార్మాసిటీ వద్దు వ్యవసాయం ముద్దు : మల్‌రెడ్డి రంగారెడ్డి

రైతులకు న్యాయం జరిగేంతవరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

ధర్నాలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

తుర్కయాంజాల్, డిసెంబరు 28 ప్రభాతవార్త: ఫార్మాసిటీ వద్దు వ్యవసాయం ముద్దని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేంతవరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఫార్మాసిటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలో రేవెల్లి గ్రామం నుండి తుర్కయంజాల్‌లో ఉన్న ఆర్డీవో కార్యాలయంవరకు ఫార్మాసిటీ వ్యతిరేక పోరాటాల కమిటీ ఆధ్వర్యంలో ఫార్మా భూ బాధిత రైతులు రెండు రోజులు చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన పాదయాత్రలో బాధిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఫార్మసిటీలో భూములు కోల్పోతున్న మండల పరిధిలోని కురుమిద్ద, తాటిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి గ్రామ బాధిత రైతులకు మద్దతుగా మల్‌రెడ్డి రంగారెడ్డి ధర్నాలో పాల్గొని వారు మాట్లాడుతూ ఫార్మసిటిని వెంటనే రద్దు చేసి ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కాపులోన్లు రైతుబంధు అమలు చేయాలని కోరారు. నిషేధిత జాబితా లిస్టు నుండి రైతుల భూములను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రబుత్వం వారు డిమాండ్ చేశారు. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలని. ఆన్లైన్ పహానిల్లో రైతుల పేర్లు వెంటనే నమోదు చేయాలని. క్రాప్ లోన్ వెంటనే అమలు చేయాలని. నిషేధిత జాబితా లిస్టులో నుండి రైతుల భూములను బేషరతుగా తొలగించాలి. లేనియెడల కలెక్టర్ ఆఫీస్ ముందు భూములు కోల్పోయిన రైతులందరూ ధర్నాకు దిగుతారని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా నాలుగు రోజుల్లో సర్వే చేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆర్డిఓ వెంకటాచారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్‌రెడ్డి రామిరెడ్డి, చిలుక మదుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, నరసింహా, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

చార్మినార్, డిసెంబరు 28 ప్రభాతవార్త : మైలార్‌దేవుపల్లి డివిజన్ పరిధి కాటేదన్‌లోని ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న పనులను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమ్మింగ్ పూల్ ప్రక్కన ప్రహరీ గోడ నిర్మించాలని, బ్యూటిఫికేషన్‌లో ఏలాంటి లోపాలు లే కుండ అందంగా తీర్చి దిద్దాలని రానున్న రోజులలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిఇఇ కాషిక్, సుధాకర్‌రెడ్డి, రమణ గుప్తా, రావుల భాస్కర్, రమేష్ రెడ్డి, కిషన్ నాయక్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వీరపుత్రహిందీ విద్యాలయం సమీపంలో తనిఖీ చేస్తున్న పురానాపూల్ మజ్లీస్ కార్పొరేటం సున్నం రాజ్‌మోహన్

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పిజెఆర్ పోరాటాలు చేశారు

సైఫాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: పేద ప్రజల పెన్నిది, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మాజీ సిఎల్‌పి నేత పి.జనార్ధన్‌రెడ్డి చేసిన ప్రజా పోరాటాలు నేటి రాజకీయ పార్టీలకు అదర్శమని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు చెప్పారు. ప్రజల కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని, మాజీ ముఖ్యమంత్రి టి.అంజయ్య పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ముందుకు సాగారని గుర్తు చేశారు. బుధవారం నాడిక్కడ జరిగిన పి.జనార్ధనరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రామకృష్ణ, యాదయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

అల్వాల్, డిసెంబరు 28 ప్రభాతవార్త: అల్వాల్ పట్టణ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తబస్తీ పిజెఆర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకలకు జిల్లా పిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంతో పాటుగా నేడు పిజెఆర్ వర్ధంతి నేపథ్యంలో ఇరు కార్యక్రమాలను ఒక్క చోటే నిర్వహించారు. పిజెఆర్ విగ్రహానికి నేతలు కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అవార్డుల ప్రధానానికి మంత్రుల రాక

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త : తెలంగాణ హెల్త్ కేర్ వైద్యరత్న అవార్డ్స్ 2022ను గురువారం సాయంత్రం 6 గంటలకు జలవిహార్, నెక్లెస్ రోడ్డులో నిర్వహిస్తున్నట్లు జేఎంజీ కమ్యూనికేషన్ ఎండీ మాదిరెడ్డి జగన్నాథం అన్నారు. ఇందుకుగాను బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న వైద్యులకు ప్రోత్సాహం అందించడానికి కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి వారు చేసిన సేవలను ప్రశంసించటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అవా ర్డులకు సంబంధించిన లోగోను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. వైద్యరత్న అవార్డులను ఇప్పటికే మూ డు పర్యాయాలు అందజేశామని ఈ అవార్డు కార్యక్రమం నాలుగవదని దీనికి మంత్రి కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్‌రెడ్డి, ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎండీ డైరెక్టర్ ఎం నీలిమా రావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CHIEF JUDGE : CITY CIVIL COURT AT SECUNDERABAD
O.P.No. 04 of 2022

Between:
Pogaku Lokesh Mentally disabled Rep.by his Natural Mother and Guardian Smt. P.Shobharani and another **...Petitioner**
And
1) Smt. P. Keerthy
2) All Concerned **...Respondents**

To,
All Concerned
Please take notice that the Petitioner herein filed the above O.P. against you and another praying the Hon'ble Court to permit the Petitioner No.2 namely Smt. P. Shobharani to sell the Petition Schedule Properties, by appointing her as Guardian to the Petitioner No.1 (Pogaku Lokesh - Mentally disabled) to enable her to meet the medical expenditure, hospital expenditure, Doctors fee, etc. for the treatment of the Petitioner No.1 and for herself and the said OP stands posted to 05.01.2023 for your appearance before the above said Court. If you fail to appear before the above said Court on 05.01.2023 at 10.30 AM. the case will be decided in your absence.

//By the Order of the Court//
Sd/- L. SRINIVAS PATEL
Advocate
Office at 8-1-110/111, Shivajinagar, Secunderabad-500003.
(Mobile No.9866648637)

IN THE COURT OF THE 10th JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No. 4973 of 2022

Between:
Uday Saxena & Others **.....Plaintiff**
AND
All Concerned & Another **.....Defendant**

To,
All Concerned
Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of deceased late. Eshwar Raj Saxena & Smt. Indira Saxena. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 30-12-2022 at 10:30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

//By Order of the Court//
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
Advocates
Unit No.C-405 & 406, 4th Floor, Upasana, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

IN THE COURT OF THE 10th JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No. 4972 of 2022

Between:
Smt. Rajita Saxena & Others **.....Plaintiff**
AND
All Concerned & Another **.....Defendant**

To,
All Concerned
Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of deceased Smt.RitaSaxena. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 30-12-2022 at 10:30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

//By Order of the Court//
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
Advocates
Unit No.C-405 & 406, 4th Floor, Upasana, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

IN THE COURT OF THE HON'BLE VI AMM COURT CUM II A.J.C.J.M.M.DISTRICT AT:L.B.NAGAR
O.S.NO.814 OF 2018

Between:
M/S.Canara Bank, Uppal Branch. **...Plaintiffff**
AND
Sri.Jalgam Srinivas Goud, and others **...Defendants**

To,
1). Sri. Jalgam Srinivas Goud, S/o. Sri J.Venkatappaiah, R/o. H.No. 20-10/5/1, Parvathapur, Near Peerzadiguda, Medipally Mandal, Medchal Malkajgiri District.
2). Sri. Gurram Vijay Kumar, S/o. Sri G.Satyanarayana, Aged about: 28 Years, Occ: Employee, R/o.H.No. 20-10/5/1, Parvathapur, Near Peerzadiguda, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.

Please take Notice, that the Plaintiff herein filed the above said suit for recovery of outstanding loan amount, the said suit is posted to **27.01.2023**, for your appearance any person who has/have got objection for the claim of the plaintiffs has/ have to appear in the said Court by **10.30 A.M.** either in person or through the Counsel, failing which the matter will be decided in your absence.

By the Order of the Hon'ble VI AMM Court Cum P.J.C.J.M.M.District
B.VISHAL KUMAR SINGH, AP2244/2002.
11-9-244, S.B.I.Colony, Kothapet, Hyderabad-35
COUNSEL FOR THE PLAINTIFF

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II: AT: HYDERABAD
I.A.IR NO.1533 OF 2022 IN S.A.I.R.NO.1543 OF 2022

Between:
Dr.Kashyap Vyas & another ...Petitioners/Applicants
AND
M/s Aditya Birla Finance Limited and (5) others **...Respondents/Respondents**

To,
M/s.Aluminum India Ltd., A Partnership Firm, Rep. by its Partners, Having its Office at 4-3-41, Hill Street, Secunderabad. T.S. **...(Respondent No.3)**

Whereas the above named Applicant have filed SA.IR.No.1543 of 2022 praying the Hon'ble Court to set-aside all measures taken by the Bank including taking physical possession of the Application Schedule Property, Under Section 17 of SARFAESI act and you are hereby ordered to appear in this court in Person/through instructed person or by your Advocate on the **19TH DAY OF JANUARY, 2023,** at 10.30 '0' Clock. Take Notice that in default of your appearance on the day above mentioned the application will be heard and decided in your absence.

By Order of the Hon'ble Tribunal
Sd/- **Counsel for the petitioner**
R.A.ACHUTHANAND
Advocate
1-1-651/7/1, Gandhi Nagar, Hyderabad-500 080. A.P.
Ph:040-27613027

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM-METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT: AT L.B NAGAR
O.S.NO. 1311 OF 2022

Between :
1. Talla Sai Baba, s/o.late Talla Lingaiah Aged about 46 years, Occ: Business,
2.Talla Bala Krishna, S/o. late Talla Lingaiah,Aged about 59 years, Occ:
3.Talla Vasu Deva, S/o. late Talla Lingaiah,Aged about 50 years, Occ:
4.Talla Davaleshwar, S/o. late Talla Lingaiah, Aged about 48 years, Occ:
All are R/o.H.No.3-1-228, Near Global Hospital,Sowbaghya nagar Colony, LB Nagar, Saroornagar Mandal, R.R.District-500074. **..Plaintiffs**
AND
1. The Tahsildar, Saroornagar Mandal, R.R.District.
All concerned ..Defendants

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Late Talla Nemilamma S/o.Talla Lingaiah who died on **17-08-2017**. The above suit is posted on 30-01-2023. If any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of Plot No. 7 Eastern Part, in Sy.No. 37,38 and 39, admeasuring 107 Sq.yds., or 89.5 Sq. Mtrs., Situated at Bahadurguda Village, Saroornagar Revenue Mandal, R.R.District, by virtue of the Registered Sale deed bearing Doct. No. 13081/1989 dated 22-09-1989 and bounded by: North : 25' Wide Road, South : Neighbour's open Land, East : Neighbour's House, West : Plot no.7 Western Part.

// By order of the Hon'ble Court//
K.KRISHNAIAH,
Advocate,
#11-5-563, Sri Venkateswara Colony, Opp. L.B.Nagar Municipal Office, Saroornagar, R.R.District - 35
Mobile No.8501994951.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR: O/O DISTRICT REGISTRAR OF CHITS (SOUTH), ERRAGADDA:HYDERABAD.
A.B.R/C.F.NO. 441 OF 2021

BETWEEN:
M/s. Shriram Chits (India) Private Limited., AMEERPET BRANCH, Rep by it's Manager-Legal cum GPA Holder.
Mr.R.Venkateshwarlu, S/o. R.Chalamaiah, aged about 41 years. **...DISPUTANT.**
AND
1. Mr.LambadiSandeep, S/o. L. Yadagiri, DOB:07-08-1993, Nature of Business Mobile Service Centre, Prop.of M/S.I-TOOLS MOBILE SERVICE CENTRE, 4-91/A, Ground Floor, Opp.Vision Express, Maruthi Nagar, Malkajgiri, Hyderabad. R/o.H.No.19-100, Ambedkar Nagar, Jawahar Nagar, Tirumalagiri, Hyderabad-500087.
2. Mr.Vodala Mahesh, S/o. V.Laxminarayana, DOB:16-04-1989, Nature of Business is Readymade Garments, Prop.of M/S.FACTORY OUTLET SALE (MENS & LADIES WEAR), H.No.45-275, Road.No.3, Raja Nagar Colony, Upperguda, Moulali, Hyderabad-500040. R/o. H.No.8-83, Venkateshwara Nagar Colony, Opp: Malkajgiri Police Station, Upperguda, Moulali, Hyderabad- 500040.
3. MadichettyChandrakanth, S/o. Satyanarayana, DOB:03-07-1989, Nature of Business is Mens Wear Selling Prop.of M/S.MS ENTERPRISES, Plot.No.304, Alwal, Sec-bad-500010. R/o.H.No.2-3-411, Krishna Nagar Colony, MacchaBollaram, Sec-bad-500010.
4. Mr.GaddamKrushnaKanth, S/o. G.Sivaiah, DOB:19-05-1991, W/as. Software Engineer Grade-II, Emp.Code.No.1250, O/o. Sathguru Management Consultants Private Limited, Plot.No.54, Road.No.2, Sagar Society, Srinagar Colony, Kamalapuri Colony, Banjarahills, Hyderabad-500034. R/o.H.No.7-1-65/1/D, Flat.No.2, 2nd floor, SBI Colony, D.K.Road, Ameerpet, Hyderabad-500016. **..OPPONENTS.**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,99,861-00 (Rupees Five Lakhs Ninety

అన్నిదానాల్లో కెల్లా అవయవదానం మిన్న : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కెల్లా అవయవదానం గొప్పదని, మనిషి మరణానంతరం తన అవయవాలద్వారా ఎనిమిది మందికి జీవితాన్ని అందించవచ్చని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవన్‌దాన్ ప్రతినిధులతో బుధవారం చింతలకుంటలోనిఅమరావతి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన అవయవదానంపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను ఇతరులకు దానం చేస్తే గొప్ప సేవ చేసిన వారవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జీవన్‌దాన్ కార్యక్రమం మార్గదర్శకాలు రూపొందించిందని తదనుగుణంగా అవయవమార్పిడి జరుగుతుందన్నారు. అనంతరం జీవన్‌దాన్ ప్రతినిధి డాక్టర్ భానుచందర్ అవయదానంపై సమగ్రంగా విచారించారు. అవయవదానంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. జనవరి1న చింతలకుంటలో జరిగే కార్యక్రమంద్వారా మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అవయవదానం చేయడానికి ముందకు వచ్చిన వ్యక్తులకు కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ కమలాసుధీర్‌రెడ్డి, రాం చల్లా , రమాకాంత్, రంగేశ్వరి, రోజారెడ్డి, తిలక్, రాజిరెడ్డి, చంద్రవేఖర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో చెరువులను సుందరీకరిస్తాం: మంత్రి సబితారెడ్డి

చెరువులో గుర్రపు డెక్క తొలగించే యంత్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి: పక్కను అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్

సరూర్‌నగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో గుర్రపు డెక్క, చెత్త ఉన్న చెరువులను శుభ్రం చేయించి సుందరీకరిస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని సంద చెరువులో గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించే విహాంతరి రోబోటిక్ ట్రాష్ కలెక్టింగ్ బోట్‌ను బుధవారం ఆమె రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓ యువ శాస్త్రవేత్త తయారు చేసిన సోలార్ సహాయంతో రిమోట్ కంట్రోల్‌తో పని చేసే యంత్రంతో చెరువులోని గుర్రపు డెక్క ఆకు, ఇతర వ్యర్థాలను తొలగించే పనులు చేయిస్తున్నట్లు వివరించారు. కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహంగా ఉంటుందనే ఆలోచనతో అదే విధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం లభించేదిగా ఉండడంతో ప్రత్యేకంగా ఈ యంత్రాన్ని తెప్పించినట్లు మంత్రి వెల్లడించారు. చెరువుల్లో మురికి నీరు, డ్రైనేజీ మురుగు చేరకుండా రూ.23 కోట్లతో ట్రంక్ లైన్ పనులు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం మీర్‌పేట్ మంత్రాల చెరువును మంత్రి, అడిషనల్ కలెక్టర్ సందర్శించి అక్కడ రూ.1.80 కోట్లతో చేపడుతున్న సుందరీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయించి జిల్లెలగూడ చెరువుమాదిరిగా ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇఇ గోపినాథ్, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, కీసర గోవర్ధన్‌రెడ్డి, బైగళ్ళ బాలమణి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, వేముల నర్సింహ, ధనలక్ష్మి రాజ్‌కుమార్, ఇంద్రావత్ రవినాయక్, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, మాదరి రమేష్, రాజు ముదిరాజ్, పల్లె జంగయ్యగౌడ్, రజాక్, సుర్వి లత శేఖర్‌గౌడ్, బైగళ్ళ ఓంప్రకాశ్, గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే బలాల

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, డిసెంబరు 28 ప్రభాతవార్త: మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్‌లోని ఆనంద్‌నగర్, ఈద్గా రోడ్డు, అమిన్‌ఫాతిమా మజీద్‌లేన్, షాలిమార్ హైట్స్, డాక్టర్ షబ్బీర్ కాలనీ, బాను రెసిడెన్సీ, జెవైఎన్ కాలనీ, అమిన్ కాలనీ, బి బ్లాక్, సి-19 పార్కు, సపోటబాగ్, ఎంఆర్‌నగర్ తదితర ప్రాంతాల్లో రూ. 3.5కోట్ల విలువగల అభివృద్ధిపనులకు డివిజన్‌కార్పొరేటర్ మినాజుద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

జెండాను ఎగురవేస్తున్న శ్రీపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు

సైదాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చంపాపేటలోని జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ జండాను ఎగుర వేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందినపార్టీ అన్నారు. బిజెపి సంపన్నులకు కొమ్ముకాస్తే కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సారయ్య, నారాయణ, యాదగిరి, వెంకటేష్, జంగయ్యగౌడ్, శివ, రాము యాదవ్, మనోజ్, శ్రీకాంత్, విష్ణు, సుజాత, సరిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, డిసెంబరు 28 ప్రభాతవార్త: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని ఈస్ట్ ప్రశాంత్ నగర్‌లో రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉండకుండా తగిన జాగ్రత్తలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు విజయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ శ్రీనివాస్‌బాబు నివాసానికి వచ్చిన సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డికి కలిసి పూల బొకేను అందజేసారు. (ప్రభాతవార్త, వనస్థలిపురం)

కాంగ్రెస్ నేతల త్యాగఫలంతోనే స్వతంత్రం : మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం చైతన్యపురి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ జండాను ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం ఫౌండర్ అల్లం హుమ్ నుంచి ఇప్పటి మల్లికార్జున్ ఖర్గే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల త్యాగఫలంతో దేశం ఆర్థికంగా నిలబడిందన్నారు. రాబోయే కాలంలో ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ జండా ఎగురవేసి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బండ సురేందర్ రెడ్డి, మంజులరెడ్డి, రమేష్‌నాయక్, అరుణ్‌చారి, చందు, జైపాల్‌రెడ్డి, కిషోర్‌గౌడ్ లింగాల, శరత్‌రెడ్డి, సంపత్, రాజు, నర్సింహాయాదవ్, సాయి పాల్గొన్నారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

మలక్‌పేట, డిసెంబరు 28 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేటలోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

జనసేన అభివృద్ధి ధ్యేయం : శివ కార్తీక్

కుషాయిగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త : జనసేన పార్టీ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పరిచే క్రమంలో ముందుకు సాగుతామని జనసేన నాయకులు శివకార్తీక్ డాక్టర్ స్వామినాయుడు సాయికిరణ్‌రెడ్డి లు పేర్కొన్నారు.. కాప్రా సర్కిల్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తాలో జనసేన పార్టీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పునరాగమనం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండ : ఛైర్మన్ ఉప్పల

ఎల్.బి.నగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: నిరుపేదలకు ఉప్పల ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఉప్పల ఫౌండేషన్ ఛైర్మన్, రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన అంబర్‌పేట్ నివాసి రేణుక వివాహానికి అవసరమైన పుస్తె, మెట్టెలు, చీరె, గాజులను నాగోల్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌కాలనీలోని ఉప్పల నివాసంలో వధువు సోదరుడు శివకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 23సంవత్సరాలుగా నిరుపేద కుటుంబానికి చెందిన వధువుల వివాహాలకు మంగళ సూత్రం, మెట్టెలు, చీరె, గాజులు విరాళంగా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పెళ్ళి కూతురు రేణుక సోదరుడు కిరణ్, బాలు, చంద్ర, ప్రకాష్, త్రినాద్ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వైఖరి మానుకోవాలి : రవీంద్రచారీ

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 28 ప్రభాతవార్త: అబ్దుల్లాపూర్‌మెట్‌మండల పరిధిలోగల 100 ఎకరాల ప్రబుత్వ, భూదాన్ భూములను కొంతమంది రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూకబ్జాదారులు దర్జాగా వ్యాపారాలు చేసుకుంటుంటే అవినీతి ఆలోచనలతో డబ్బే ప్రధానంగా కబ్జాదాలకుతొత్తులుగా వ్యవహరిస్తున్నారని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోహెడగ్రామం వీర్లగుట్టలో కబ్జాకు గురవుతున్న కమిటీ హాల్ స్థలం గురించి ఎమ్మార్వో ఆర్ఐ ఇతర అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని స్థానిక కౌన్సిలర్ ప్రోత్సాహంతో శీలం సక్కమ్మ అనే వ్యక్తి వినాయక మండపాన్ని కూలదోసి వ్యక్తిగత నిర్మాణం చేపడుతున్నా పట్టించుకోవటం లేదనీ నిలువ నీడ ఇల్లు లేని పేదవాడు ఇల్లు కట్టుకుంటుంటే రాయిఇసుక బ్రిక్స్ తీసుకొని పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీ హాల్ స్థలం నిర్మాణం తక్షణమే తొలగించాల ని, లేని పక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు, ఈ ధర్నా కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి దిగోజు వేణుగోపాలచారి, దాసరి నారాయణ, చిర్ర శేఖర్, దాసరి ప్రసాద్ కౌన్సిల్ సబ్యులు చందన సుజాత ఐతరాజు బిక్షపతి నాగవల్లి యాదగిరి, నారాయణరెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు మేలు : ఎమ్మెల్యే మంచిరెడ్డి

లబ్దిదారులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

హయత్‌నగర్, డిసెంబరు 28 ప్రభాతవార్త: అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డులో నివాసముండే వి.శ్రీనివాస్, భారతమ్మలు అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లగా వైద్యానికి 1.20లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగోలేని వారు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతివిజేందర్‌రెడ్డిని సంప్రదించగా ఆమె ఎమ్మెల్యేకు విషయాన్ని వివరించడంతో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చులకు సంబంధించిన మొత్తాన్ని మంజూరు చేయించారు. ఈ మేరకు బుధవారం చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి అందించారు. అదే విధంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన బి.ముఖేష్‌కు రూ. 60 వేలు, బి.భానుచందర్‌కు 44 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్, చెవుల దశరథ, రంగారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో సదుపాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

హయత్‌నగర్, డిసెంబరు 28 ప్రభాతవార్త: బాగ్ హయత్‌నగర్‌లోని మాదిగల స్మశానవాటికలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ హయత్‌నగర్‌కు చెందిన పలువురు మాదిగ సామాజిక వర్గం నాయకులు బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హయత్‌నగర్‌లోని మాదిగల స్మశాన వాటికలో ఎలాంటి సదుపాయాలు లేవని, ఎవరైనా చనిపోతే ట్రాక్టర్లద్వారా నీటిని తామే తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. స్త్రీలు స్నానాలు చేసిన తరువాత దుస్తులు మార్చుకోవడానికి గదులు లేవని టెంట్ హౌజ్‌లనుంచి సైడ్‌వాల్లు తెచ్చుకుంటున్నామని వివరించారు. ఎండా కాలంలో నిలువ నీడలేక వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాలుగేళ్లక్రితం స్మశానవాటికలో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని అప్పటి కార్పొరేటర్ పనులకు శంకుస్థాపన చేసినా ఇంతవరకు ఎలాంటి పనులు జరుగలేదన్నారు. పరిస్థితిని గమనించి స్మశాన వాటికలో వసతులు కల్పించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు పారందస్వామి, ఎర్ర రవీందర్, హరిబాబు ఉన్నారు.

జనవరి 2వ తేదీన ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణ క్రతువు

మల్కాజిగిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త: 2023 జనవరి 2వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్స్‌లో విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ మల్కాజిగిరి ఆధ్వర్యంలో 1008 ఆస్తికులు, 108 మంది రుత్విక్కులచే సామూహికంగా 11 సార్లు విష్ణు సహస్రనామ పారాయణ క్రతువు నిర్వహించాలని శ్రీమన్నారాయణుడి భక్తులు నిర్ణయించారు. ఈ కార్యక్రమం ఉదయం 11.33 గంటలనుండి సాయంత్రం వరకు కొనసాగుతుంది. కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

అల్మాస్‌గూడలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సరూర్‌నగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బి-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంగారు సత్యనారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకట్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, మల్గారి శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కన్నెమోని రాజుయాదవ్, రామిడి వేణుగోపాల్‌రెడ్డిలతో పాటు కొల్లూరి వంశీ, చంద్రం, కొంతం సందీప్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతినగర్ కాలనీలో కొత్త ఏడాది ప్రవచనాలు

ఉప్పల్, డిసెంబరు 28 ప్రభాతవార్త : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రశాంతినగర్ సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 1వ తేదిన శ్రీ కృష్ణ రాయభారము, ద్రౌపదిదేవి విశిష్టతలపై ప్రవచనాలు ఉంటాయని అసోసియేషన్ నాయకులు జి.విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జనవరి 1వ తేది సాయంత్రం 6గంటల నుంచి ప్రవచనలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి మహాసహస్రవధాని బ్రహ్మశ్రీ కడిమెళ్ల వరప్రసాద్ ప్రసంగిస్తారని తెలిపారు. ఉప్పల్ పరిసర ప్రాంతాలకు చెందిన కాలనీ సంఘం నేతలు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విధిగా హజరు కావాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లోకి యువత చేరికలు : డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

శాలువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, డిసెంబర్ 28 ప్రభాతవార్త: బిజెపి నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి యువకులు చేరుతున్నారని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పేర్కొన్నారు.లాలాపేట్‌కు చెందిన బీజేపీ నాయకులు హరికృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు యువత డిప్యూటీ మేయర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణయాదవ్, హరీష్, పవన్, సులేమాన్, సురజ్, కృష్ణ, ఖాజాపాష,బాబు, కృష్ణ, భాస్కర్‌రావు, రాకేష్ పాల్గొన్నారు.

ఉప్పల్ పిఎస్‌కు ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డు

ఉప్పల్, డిసెంబరు 28 ప్రభాతవార్త : రాచకొండ కమిషనరేట్ పరిధిలో కేసుల నమోదులో ఉత్తమంగా నిలిచిన ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌ను ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ప్రకటించారు. తెలంగాణ డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సిపి మహేష్ భగవత్‌నుంచి ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవింద రెడ్డి ప్రశంసాపత్రం స్వీకరించారు. తెలంగాణలోని మొదటి 19 పోలీస్‌స్టేషన్‌లలో రాచకొండ పరిధిలోని పోలీస్‌స్టేషన్లు ఎంపికైయ్యాయి. వార్షిక పనితీరు, కేసుల నివారణ, కేసుల చేదింపు, పరిశోధన, నేరారోపణలు, డయల్ 100కు ప్రతి స్పందన, పౌరుల నుంచి పీడ్‌బ్యాక్, స్టేషన్ మేనేజ్‌మెంట్, హెచ్ఆర్ఎంఎస్, వర్క్ ప్లేస్ మేనేజ్‌మెంట్, ట్రైనింగ్, పోలీస్ వర్క్ ప్రాసెస్, డిజిటలైజేషన్, నేరాలను నివారించడం తదితర అంశాలను ఐదు వర్గాలుగా విభవించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాచకొండ సిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపి మహేష్‌భగవత్, అడిషనల్ సిపి జి.సుధీర్‌బాబు, డిసిపి రక్షితమూర్తిలు ఉప్పల్ సిఐ గోవింద రెడ్డిని సన్మానించి అభినందించారు. పోలీస్‌స్టేషన్ ఎస్ఐలు డి.వెంకట్‌రెడ్డి, ఎస్. వి.రమేష్, ఎఎస్ఐ బి.హనుమనాయక్,

రాచకొండ సిపి మహేష్‌భగవత్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సిఐ ఆర్.గోవిందరెడ్డి తదితరులు

పిసి బి.శ్రవణ్‌కుమార్, డబ్ల్యుపిసి కె.విజయ, హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం, పిసిలు కిరణ్‌కుమార్, ఎస్ఐ ఎస్.కోటేశ్వర్ రావు, పిసి వెంకటేష్, ఎస్.రఘురామ్, డి.భాస్కర్, హెచ్‌సి పి.రాములు, డబ్ల్యుపిసి అశ్వినిలు అత్యుత్తమ పనితీరు కనబర్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బి నగర్ డిసిపి సన్‌ప్రీత్‌సింగ్, డిసిపి రక్షితమూర్తి, అడిషల్ డిసిపి వెంకటేశ్వర్లు, ఎసిపి నర్మద తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభ్యున్నతి : చిలుక

జెండా ఆవిష్కరిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: ఆర్‌కెపురం డివిజన్ ఎన్జీఆర్‌నగర్ చౌరస్తాలో బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతల త్యాగఫలంతోనే భారతదేశం అన్ని రంగాలలో అబ్యున్నతి సాధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, జ్ఞానేశ్వర్‌యాదవ్, ఏల్లెటి కిరణ్‌కుమార్, కల్యాణ్‌యాదవ్, బొడ్డుపల్లి మహిందర్, రాజునాయక్, అక్రమ్,సలిం, శ్రావణ్, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణగౌడ్, ప్రేమ్‌నాయక్, భాస్కర్‌నాయక్, శ్రీశైలం,సత్తి, హరిబాబు, పింటు, నాగార్జున, అశోక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెవికాల్ చాంపియన్‌షిప్ వెంకట్‌రెడ్డినగర్ కమిటి ఎన్నిక

వెంకట్‌నగర్ పెవికాల్ చాంపియన్ క్లబ్ కమిటి నేతలను సత్కరిస్తున్న అజయ్‌ఠాకూర్ తదితరులు

రామంతాపూర్, డిసెంబరు 28 ప్రభాతవార్త : రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్ పెవికాల్ చాంపియన్‌షిప్ క్లబ్ కమిటిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ రీజనల్ మేనేజర్ అజయ్‌ఠాకూర్, ఇంచార్జీ పీరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటి నేతలను సత్కరించారు. వెంకట్‌రెడ్డినగర్ క్లబ్ అధ్యక్షునిగా చెల్లోజు ఎల్లాచారి, ప్రధాన కార్యదర్శిగా మారేపు రవిచారి, కోశాధికారిగా పడకంటి శేఖర్ చారి, ఉపాధ్యక్షులుగా పోలాస కనకచారి, సంయుక్త కార్యదర్శిగా మారోజు శంకరాచారిలు ఎన్నికైయ్యారు. కొత్తగా ఎన్నికైన నేతలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి మాట్లాడుతూ పెవికాల్ కంపెనీ తీసుకుని వస్తున్న కొత్త ఉత్పత్తులను ఎప్పటికప్పుడు క్లబ్ సభ్యులకు తెలియజేస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు చేయూత అంది